
ప్రతాప్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్
సంసారం · సాగరం
నిర్మాత
కె రాఘవ
కథ-మాటలు-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం
దాసరి నారాయణరావు
సంగీతం: రమేష్ నాయుడు
RamaRao Arts

తారాగణం

విశ్వనటచక్రవర్తి యస్. వి. రంగారావు	మాష్టర్ రమేష్
గుమ్మడి	జయంతి
సత్యనారాయణ	శుభ
రాజబాబు	రమాప్రభ
అల్లు రామలింగయ్య	మంజుల
కొమ్మినేని శేషగిరిరావు	బేబీ రాణి
గోకిన రామారావు	బేబీ లక్ష్మి
మాష్టర్ హరికృష్ణ	బేబీ హరిత
మాష్టర్ రాజు	బేబీ వరలక్ష్మి
	బేబీ గౌరి

అతిథినటులు : రావు గోపాలరావు, దాసరి సత్యనారాయణమూర్తి, నిర్మల, మాలతి.

పంపిణీదారులు :
ఆంధ్ర : తారకరామ ఫిలిమ్స్
సీడెడ్ : నవభారత్ ఫిలిమ్స్
నైజామ్ : శ్రీ తారకరామ ఫిలిమ్స్

కథాసంగ్రహం

పెళ్ళంటే యిష్టపడక బ్రహ్మచారిగానే ఉండి పేరుప్రతిష్టలు సంపాదించిన వ్యక్తి షుగర్ ఫ్యాక్టరీ యజమాని కుటుంబరావు. అదే షుగర్ ఫ్యాక్టరీలో సేల్స్ సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న సత్యం తన తల్లి కోరికపైన పెళ్ళికని కుటుంబరావుని ఎడ్వాన్సు అడిగి జానకిని పెళ్ళిచేసుకుంటాడు. తనలాగే ఒకే ఉద్యోగంలో ఒకే జీతానికి పనిచేస్తున్న రామారావు అతని భార్య పాపాయమ్మతో పక్కింటిలోనే ఉన్నాడు. భవిష్యత్తును దృష్టిలోపెట్టుకుని మితసంతానంతో తన కుటుంబాన్ని చక్కదిద్దుకోవాలనుకునే ఉన్నతాశయంతో నిత్యం కృషిచేస్తుంటాడు రామారావు.

అధిక సంతానంతో ఆర్థికంగా అవస్థలుపడుతూ పుట్టిన అయిదుగురూ మగపిల్లలే అవడంతో తల్లికోరిక తీర్చాలనే ఆడపిల్లకోసం పాకులాడతాడు.

ఆ వూరులోనే ఉంటున్న ఒక కాబూలీవాలా కొడుకు 20 సం॥ల క్రితం యాక్సిడెంటులో చనిపోయాడు. తన బిడ్డను పోలియున్న రాజాను చూసి ఆ అనురాగంతో సత్యం కుటుంబానికి సహకరిస్తూ ఉంటాడు.

పొరుగింటావిడ అప్పుకోసం తన తల్లిని తిట్టిన మాటలకు తట్టుకోలేక సత్యం పెద్దకొడుకు రాజా బాధపడతాడు. స్కూలు పుస్తకాలు అమ్మి అప్పుతీర్చి వస్తున్న రాజాను మందలించి పుస్తకాలు తీసుకురమ్మని పంపుతుంది తల్లి జానకి. కాల్లో మేకు దిగి వాచిపోతే హాస్పటల్‌లో చేర్పిస్తాడు సత్యం

కాబూలీ సహాయంతో రాజాకు ఆపరేషన్ జరుగుతుంది. సెప్టిక్ అయిన కారణంగా కుడికాలు తీసేశారు. ఆ షాక్‌తో ఫైంట్ అయిన నిండుచూలాలు జానకిని హాస్పటల్‌లో జేర్పిస్తాడు సత్యం. సంసారభారం పెంచుకున్న సత్యం కుటుంబరావును ధనసహాయం కోరతాడు. తన సలహాను పాటించకుండా సంసారసాగరంలోపడ్డ సత్యం కోరికను నిరాకరిస్తాడు కుటుంబరావు. గత్యంతరంలేక లంచం తీసుకొని భార్యకు ఆపరేషన్ చేయిస్తాడు. మరో మగబిడ్డను కని జానకి హాస్పటల్లో మరణిస్తుంది.

తల్లిలేని పిల్లలతో అవస్థపడుతున్న సత్యాన్ని మళ్ళీ పెళ్ళికి ఒప్పించి ఆరుగురు ఆడపిల్లల తండ్రైన విశ్వనాథరావు పెద్దకుమార్తె అన్నపూర్ణతో వివాహం జరిపిస్తాడు కాబూలీ.

లంచం తీసుకున్న కారణంగా సత్యాన్ని పనిలోనుంచి తీసేస్తాడు కుటుంబరావు. ఆ రాత్రే యిల్లు ఖాళీచేయమంటాడు యజమాని. కాబూలీ సహాయంతో వేరే ఇంట్లో ప్రవేశిస్తాడు. ఎక్కడ తిరిగినా ఉద్యోగం దొరకని సత్యం, తిండికే చాలా యిబ్బందిపడుతున్నాడు.

ఆకలికి తట్టుకోలేక ఆరాటపడుతున్న తమ్ముళ్ళకోసం అడుక్కుతెచ్చిన రాజాను అన్నపూర్ణ మందలిస్తుంది. తన పరువును గంగలో కలిపిన రాజాను ఆవేశంలో చచ్చేట్టు కొడతాడు సత్యం. ఆ బెంగతో రాజా మర్నాడే మరణిస్తాడు. మరో మార్గం లేక కుటుంబపోషణకై అన్నపూర్ణ టీచరు ఉద్యోగం చేస్తుంది. రెడ్డి కూతురు బేబీకి ప్రయివేటు చెప్తున అన్నపూర్ణ శీలాన్ని పాడుచేస్తాడు ఆమె తండ్రి.

సత్యానికి భార్యే అయినా శారీరకంగా సంబంధంలేని అన్నపూర్ణ గర్భవతి అని తెలిసి ఆమె శీలాన్ని శంకిస్తాడు సత్యం.

మోసగించబడిన అన్నపూర్ణగతి ఏమిటి?

కోరిచేసిన కాబూలీ బాధ్యత ఎంతవరకు ఉంది?

సంసారసాగరంలోపడి కొట్టుకుంటున్న సత్యం, పిల్లల గతి ఏమౌతుంది?

సంసారాలు నాశనంచేసే పెద్దమనుష్యులకు శిక్షేమిటి?

వీటికి సమాధానం.... ... ...

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్

"సంసారం - సాగరం"

నిర్ణయించింది

చూసి మీరూ తెలుసుకోండి.

పాటలు

పాట 1.

రచన : సుంకర

పల్లవి : యింటికి దీపం ఇల్లాలు ఆ
దీపకాంతుల కిరణాలె
పిల్లలూ ... పిల్లలు .... ॥ఆ యింటికి॥

చరణం : ఒకటి ఒకటి రెండు
నింగి నేల రెండు
పగలూ రేయీ రెండు
కంటికి రెప్పలు రెండు
యింటికి యిద్దరు నిండు ॥ఆ యింటికి॥

చరణం : ఎదిగే పిల్లల కదిలే పెదవులు
ఎదలో ఆశలు చిలకాలి
ఆశల బడిలో అ ఆ లు నేర్చి
ఆశయాల గుడికట్టాలి
యింటిపేరు నిలబెట్టాలి ॥ఆ యింటికి॥

చరణం : ఆలుమగల అనురాగం
ఆనందానికి ప్రతిరూపం
ఆనందం నిండిన ఈ బ్రతుకే
కలకాల మిలా నిలవాలి
యిల్లే స్వర్గం కావాలి ॥ఆ యింటికి॥

పాట 2.

రచన : కొనరాజు పాడినవారు : చక్రవర్తి

పల్లవి : నారాయణో నారాయణ
కళ్ళులేని కబోదిని బాబు రండి ... రండి ...
నారాయణో నారాయణ
నీ పేరు నా పేరు నారాయణ
ఉన్న తేడా అల్ల నారాయణ
దారిద్రమొక్కటే నారాయణ
రండి ... రండి ...

చరణం : కళ్ళువుండి గుడ్డివాళ్ళలై వుంటారు
వాళ్ళకే జనమంత డబ్బులేస్తుంటారు.
అసలు గుడ్డోళ్ళంత అవురావురుమంటె
దొంగగుడ్డోళ్ళంతదోచుకుంటున్నారు ॥నారాయణో॥

చరణం : సినిమాహాలుకడ గుంపులో వుంటారు
టిక్కెట్టుకోసమని తోసుకుంటుంటారు
దొంగలుంటారని హెచ్చరిస్తుంటారు
గమ్మత్తుగా జేబు కత్తిరిస్తుంటారు ॥నారాయణో॥

చరణం : గుళ్ళోకి చల్లగా దూరుతుంటారు
పరమభక్తుడిలాగ తిరుగుతుంటారు
సందుచిక్కిందంటె నారాయణా అంటు
బైట చెప్పులజోళ్ళ కెసరుపెడుతుంటారు
॥నారాయణో॥

పాట 3.

రచన : డా॥ సి. నారాయణరెడ్డి   పాడినవారు: సుశీల

పల్లవి : దివ్వీ దివ్వీ దివ్వెట్లు దిపావళి దివ్వెట్లు
ఇంటింటా ఈ పూట ఎన్నో ఎన్నో ఎన్నో
ముచ్చట్లూ ముచ్చట్లూ

చరణం : చేతులు కాల్చుకునే సిసింద్రీలకన్నా
కళ్ళు జిగేలనే మతాబాలకన్నా
నలుగురూ కలిసి నవ్వినపుడే పండగ
ఉన్నంతలో కడుపునిండ తిన్నపుడే పండగ ॥దివ్వీ॥

చరణం : తారాజువ్వల్లా ఎగిరి ఎగిరి పడక
చిమ్మిన రవ్వల్లా చెల్లాచెదురుకాక
ఒకటిగా కలిసిమెలిసి ఉన్నపుడే పండగ
ఉన్నంతలో కడుపునిండ తిన్నపుడే పండగ ॥దివ్వీ॥

చరణం : అమావాశ్య చీకటిలో ప్రమిదలే వెలుగులు
అమ్మకు నాన్నకూ పిల్లలే దివ్వెలు
పరువుగా ఆ పిల్లలు బ్రతికినపుడె పండగ
ఉన్నంతలో కడుపునిండ తిన్నపుడె పండగ ॥దివ్వీ॥

పాట 4.

రచన : డా॥ సి. నారాయణరెడ్డి   పాడినవారు : యస్. పి. బాలసుబ్రమణ్యం

పల్లవి : సంసారం — సాగరం
బ్రతుకే ఒక నావగా ఆశే చుక్కానిగా

పయనించే ఓ బాలికా
ఎక్కడుంది ! ఎక్కడుంది ! ఎక్కడుంది నీ తీరం

చరణం : నడిపే ఒడుపుంటేనే నావసాగిపోతుంది
ముందుచూపు వుంటేనే బ్రతుకే బాగుపడుతుంది
బరువు మించిపోయిందా నావకే ముప్పు
తెలిసి గోతిలో దిగితే ఎవరిది తప్పు ఎవరిదీ తప్పు
॥సంసారం॥

చరణం : నడిసంద్రం సుడిగుండం నావను ముంచేసింది
కుమిలే నీ గుండెల్లో కోతకోసిపోయింది
సడలిన నీ చేతులతో కదలి నీదలేవు
గట్టు చేరుకోలేవు మరి ఊరుకోలేవు ॥సంసారం॥

చరణం : ఎగిరేపక్షికి గమ్యం ఎక్కడుందో తెలియదు
తెగిన గాలిపట మెక్కడ దిగుతుందో తెలియదు
దిక్కులేని మనిషీ ! ఏ దిక్కునపడి పోయేవు
నీ శవాన్ని నువ్వే మోసుకుపోతున్నావు ॥సంసారం॥

చరణం : చచ్చేట్టుగ పెనుగులాడి సాధించిందేమిటీ
ఒక బిచ్చగాడ్ని కన్న కీర్తిదక్కింది నేటికి

నువ్వు నాటిన ఆ మొక్కకు ఎవరు చీడపురుగు
ఎవరో ! ఎవరో ! ఎవరో ! అది నీ అంతరాత్మ
నడుగు ॥సంసారం॥

పాట 5.

రచన : డా॥ సి. నారాయణరెడ్డి

పాడినవారు : యస్. పి. బాలసుబ్రమణ్యం

పిల్లలు : లక లక చెంచుక బరణిక టాంటూం
తుపాకి టుస్కు – టుష్ !

బాబ్లు : పడిపోవే ....

కాబూలీ : ఆఁ... లక లక చెంచుక బరణిక టాంటూం
తుపాకి టుస్కు – టుష్

పల్లవి : అజా బేటా ! ఓ మేరె రాజా బేటా !
అజా బేటా ! ఓ మేరే రాజా బేటా !
చింతలు గింతలు జాంతనై కే
రింతలు కొడుతూ నవ్వేసెయ్

నవ్వే మనిషికి ముద్దు – కానీ నవ్వులపాలు కావద్దు
॥అజా చేటా॥

బాబ్లూ, బుజ్లూ, రామ్లూ, సోమ్లూ,
బాబ్లూ, బుజ్లూ, రామ్లూ, సోమ్లూ
అడిగేదానికి నేనడిగేదానికి జవాబు చెపుతారా ?
చెపుతారా ?

పిల్లలు : ఓ ... ...

కాబూలీ : కాయకాని కాయేదీ ? ... కాయకాని కాయేదీ ?

బాబ్లు : మొట్టికాయ

కాబూలీ : రాయికాని రాయేదీ ?

ఒకడు : సారాయి

కాబూలీ : పోబే చిమ్టూ ... రాయికాని రాయేదీ ?

బుజ్లు : పావురాయి

కాబూలీ : బొమ్మకాని బొమ్మేదీ? ... బొమ్మకాని బొమ్మేదీ?

రాము : కనుబొమ్మ

కాబూలీ : మామకాని మామేదీ ? ... మామకాని మామేదీ ?

సోము : చందమామను

రాజా : కాదు కాబూలీ మామ

కాబూలీ : శభాష్.

మొట్టికాయ, పావురాయి, కనుబొమ్మ, చందమామ
ఆఁ అవ

మొట్టికాయలుతినకుండా–పావురాయిలా శాంతంగా
కంటికి కనుబొమ్మలా మచ్చలేని చందమామలా
ఏమున్నా లేకున్నా – నవ్వుతూ వుండాలి
నవ్వే మనిషికి ముద్దుకానీ – నవ్వులపాలు కావద్దు
॥అజా చేటా॥

రామూ : మామా వడీలమామా

సోము : ఓ మామ కాబూలీమామ

పిల్లలు : మేమూ అడిగేస్తాం చెప్తావా ?

కాబూలీ : ఓ అడగండి

రాజా : చూస్తుందికానీ – చెప్పలేనిదేదీ ?
చెపుతుందికానీ – చూడలేనిదేదీ ?

బాబ్లు : చెప్పు చూద్దాం ?

కాబూలీ : చూసినా చెప్పలేంది – కన్ను
చెప్పినా చూడలేంది – నోరు

రాము : తీసేస్తే పోతుంది – తెల్లారితే వస్తుంది
తీసేస్తే పోతుంది – తెల్లారితే వస్తుంది ఏమిటది ?

బబ్లు : ఏంటది ?

కాబూలీ : ఆ .... మీసం

రాము : చీకట్లో ఒంటరిగా

సోము : చప్పుడుచేయకుండ వస్తుంది

బుజ్జా : చల్లచల్లగా మెలమెల్లగా జారుకుంటుంది ఏమిటది?

రాము : చీకట్లో ఒంటరిగా చప్పుడుచేయకుండ వస్తుంది
చల్లచల్లగా మెలమెల్లగా జారుకుంటుంది

పిల్లలు : ఏమిటది ?

కాబూలీ : మ్యావ్ – బిల్లి

పిల్లలు : కాదు – జాబిల్లి

కాబూలీ : అ–జావ్ బిల్లి

పిల్లలు : కాదు – జాబిల్లి

కాబూలీ : హాయ్ – అల్లా ||లకబక||

సాంకేతిక వర్గం

సంగీతం : రమేష్ నాయుడు

ఫోటోగ్రఫీ : ఎం. కన్నప్ప

ఎడిటింగ్ : కె. బాలు

పాటలు : డా॥ సి. నారాయణరెడ్డి, కొసరాజు, సుంకర

నేపథ్యగానం : సుశీల, యస్. పి. బాలసుబ్రమణ్యం

ఆర్ట్ : వాలి - రంగారావు

కాస్ట్యూమ్స్ : బి. సుబ్బారావు

మేకప్ : రామకృష్ణ, మాధవరావు, నాయుడు,
రాజగోపాల్, నాగేశ్వరరావు

స్టిల్స్ : మోహన్‌జీ - జగన్

సాంగ్స్ రికార్డింగ్ / రీ రికార్డింగ్ } పి. వి. కోటేశ్వరరావు (జెమినీ స్టుడియో)

రికార్డింగ్ (మాటలు): శ్యామన్న (విక్రమ్ స్టుడియో)

పబ్లిసిటీ : రామారావు ఆర్ట్స్

ప్రెస్ రిలేషన్ : భరద్వాజ

ప్రెస్ పబ్లిసిటి : తారకరామా ఎడ్వర్టైజర్స్

ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ : విజయకుమార్

ప్రొడక్షన్ మేనేజర్స్ : కె. గోపి, ఉమాకాంత్
కె. ఎస్. ఎన్. మూర్తి


అసోసియేట్ డైరెక్టర్ : అంజిబాబు

అసిస్టెంట్ డైరెక్టర్స్ : రేలంగి నరసింహారావు,
పృథ్వీసింగ్

నిర్మాత : **కె. రాఘవ**

కథ, మాటలు - స్క్రీన్‌ప్లే, దర్శకత్వం :
దాసరి నారాయణరావు

స్టుడియో : **విక్రమ్**


ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
K-R-D.N.R. COLLEGE
రాఘవ చిత్రం
సంగీతం:
రమేష్ నాయుడు
చదువు-సంస్కారం
నిర్మాత కె.రాఘవ
కథ-మాటలు-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం దాసరి నారాయణరావు